# మనం





## నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం । 16 । డిసెంబర్ । 2025 పేజీలు: 6


సర్పంచ్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థి ఇంటిపై

# ట్రాక్టర్‌తో దాడి

- ఇద్దరి పరిస్థితి విషమం.
- సోమార్ పేటలో ఉద్రిక్తత.
- దాడికి పాల్పడిన వారిపై హత్యయత్నం కేసు నమోదు చేయాలి.
- మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ డిమాండ్.
- ఎల్లారెడ్డి, నిజాంసాగర్ రహదారిపై నాలుగున్నర గంటల పాటు రాస్తారోకో.
- కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్.
- నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని ఎస్పీని కోరిన మాజీ ఎమ్మెల్యే.

2







# డబ్బు, మద్యం రహిత రాజకీయాలే బీజేపీ లక్ష్యం

- ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

6



రైస్ మిల్లులపై అధికారుల

# నిఘా కరువు



- నసురుల్లాబాద్, బీర్కూర్ రైస్ మిలర్లపై అధికారులు చర్యలు తీసుకోరా..?
- వత్తాసు పలుకుతున్న అధికారులు...?
- కిష్టాపూర్ రైస్ మిల్లులో బయట నుంచి ఆటోలో బియ్యం, నూకలు.
- సీజ్ చేయడానికి వచ్చిన ఆర్. ఐ. దాటవేత ధోరణి.
- ఏఎస్‌ఓ వస్తున్నాడంటూ కాలయాపన.
- రైస్ మిల్లులో బయట బియ్యం ఎందుకు వచ్చాయి.
- అధికారులు అసలు ఏం చేస్తున్నారు..?
- 'మనం దినపత్రిక' హెచ్చరించినా పట్టించుకోని అధికారులు.
- 6 నెలల కిందటే హెచ్చరించిన 'మనం దినపత్రిక'.
- రైస్ మిల్ యజమానుల 'తరుగు పేరిట తమాషా' శీర్షికతో వార్త కథనం.
- ఇప్పటికీ అలాగే కొనసాగుతున్న అక్రమంగా పిడిఎస్ బియ్యం.
- రైస్ మిల్ యజమానుల ఆడిందే ఆట, పాడిందే పాట.

2





# రైస్ మిల్లులపై అధికారుల నిఘా కరువు



- నసురుల్లాబాద్, బీర్కూర్ రైస్ మిల్లర్లపై అధికారులు చర్యలు తీసుకోరా..?
- వత్తాసు పలుకుతున్న అధికారులు...?
- కిష్టాపూర్ రైస్ మిల్లులో బయట నుంచి ఆటోలో బియ్యం, నూకలు.
- సీజ్ చేయడానికి వచ్చిన ఆర్. ఐ. దాటవేత ధోరణి.
- ఏఎస్ఓ వస్తున్నాడంటూ కాలయాపన.
- రైస్ మిల్లులో బయట బియ్యం ఎందుకు వచ్చాయి.
- అధికారులు అసలు ఏం చేస్తున్నారు..?
- 'మనం దినపత్రిక' హెచ్చరించినా పట్టించుకోని అధికారులు.
- 6 నెలల కిందటే హెచ్చరించిన 'మనం దినపత్రిక'.
- రైస్ మిల్ యజమానుల 'తరుగు పేరిట తమాషా' శీర్షికతో వార్త కథనం.
- ఇప్పటికీ అలాగే కొనసాగుతున్న అక్రమంగా పిడిఎస్ బియ్యం.
- రైస్ మిల్ యజమానుల ఆడిందే ఆట, పాడిందే పాట.

కామారెడ్డి, డిసెంబర్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ): బీర్కూర్ నసుల్లాబాద్ మండలంలోని రైస్ మిల్లులపై సంబంధిత అధికారుల నిఘా కరువైంది. ఏకంగా బయట



తరుగు పేరిట మిల్లర్ల తమాషా...

నుంచి ఆటోలో బియ్యం, నూకలు రావడం పట్ల తర్వాత చర్చనీ అంశంగా మారింది. కాగా మధ్యాహ్నం వేళలో ఈ ఆటో రైస్ మిల్ లోకి రాగా అధికారులకు సమాచారం ఇచ్చిన అధికారులు రైస్ మిల్లర్లకు వత్తాసు పలికి కాలయాపన చేసి రాత్రి వరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం రైస్ మిల్లు సీజ్ చేయకపోవడం బట్టి చూస్తే అధికారులు రైస్ మిల్లర్లకు ఏ మేరకు వత్తాసు పలుకుతున్నారు ఇట్టే అర్థమవుతుంది రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలుకుతున్నారని అక్రమ దందా చేయడానికి చర్చించుకుంటున్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పందించే అధికారులు అక్కడున్నక్కడున్నాం ఎలక్షన్ డ్యూటీలో ఉన్నామంటూ కాలయాపన చేసి రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలికి ఈ సంఘటన నీరుగారిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదైనా రైస్ మిల్లులో బయటనుంచి ఒక్క ఎత్తు వచ్చిన దానిని వెంటనే సీజ్ చేయాల్సిన సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో కాలయాపన చేసి రేపు మాకు అంటూ ఏదో వచ్చాం వెళ్ళాం అనే చందంగా మార్చారని సమాచారం. గతంలో నసురుల్లాబాద్, బీర్కూరు రైస్ మిల్లులపై అనేక కథనాలు వచ్చిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, దీంతో రైస్ మిల్లుల్లో అక్రమాలు అనేకంగా చోటు చేసుకుంటున్నాయి. అక్రమ దందా దర్జాగా కొనసాగుతున్న సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అసలు మతలబు అర్థమవుతుందని ఆయా మండలాల వాసులు చర్చించుకుంటున్నారు.

### రైస్ మిల్లులో సంచులు తారుమారు...?

బయటనుంచి వచ్చిన ఆటోలో సుమారు పాతికకు పైగా సంచుల్లో బియ్యం నూకలు ఉండగా అధికారులు బయటకు వెళ్లి సాయంత్రం వచ్చేలోపు సంచులు తారుమారు కావడంతో పాటు మొత్తం నూకలు ఉన్నట్లు రైస్ మిల్లులో తారుమారు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ముందుగా రెవెన్యూ అధికారులు సీజ్ చేస్తామని చెప్పి కామారెడ్డి నుంచి ఉన్నతాధికారులు వస్తున్నారని కాలయాపన చేయడం వెనుక అసలు మతలబు ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే రైస్ మిల్లులో అక్రమాలు ఏ మేరకు జరుగుతున్నాయో అధికారులు ఎలాంటి నిఘా వేశారో ఇట్టే అర్థమవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైనా నసురుల్లాబాద్ బీర్కూరు రైస్ మిల్లులపై ప్రత్యేక టీం ద్వారా ఏర్పాటు చేస్తే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయని అక్రమాలు జరిగిన రైస్ మిల్లులను సీజ్ చేయడం కేసులు నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని కంచే చేను మేసిన చందంగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.



### రైస్ మిల్లులపై చర్యలేవి...!

బయటనుంచి ఆటోలో ఒక్క గింజ కూడా వస్తే రైస్ మిల్లు చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని సంఘటన జరిగి ఒకరోజు గడిచిన కాలయాపన చేశారని తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ సంఘటనపై చర్యలు తీసుకుంటారా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఆయా మండలాల్లో రైస్ మిల్లులలో అక్రమాలు జరిగేలా వత్తాసు పలుకుతారా వేచి చూడాలని ఆయా మండలాల వాసులు అభిప్రాయపడుతున్నారు

# సర్పంచ్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థి ఇంటిపై ట్రాక్టర్‌తో దాడి

- ఇద్దరి పరిస్థితి విషమం.
- సోమార్ పేటలో ఉద్రిక్తత.
- దాడికి పాల్పడిన వారిపై హత్యయత్నం కేసు నమోదు చేయాలి.
- మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ డిమాండ్.
- ఎల్లారెడ్డి, నిజాంసాగర్ రహదారిపై నాలుగున్నర గంటల పాటు రాస్తారోకో.
- కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్.
- నిందితులను వెంటనే రిమాండ్ చేయాలని ఎస్పీని కోరిన మాజీ ఎమ్మెల్యే.



ఎల్లారెడ్డి, డిసెంబర్ 15 (మనం న్యూస్): ఎల్లారెడ్డి మండలంలోని సోమార్ పేటలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. సర్పంచ్ ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు గ్రామంలో దాడి ఘటన కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... ఇటీవల సర్పంచి ఎన్నికలు జరగగా ఓ పార్టీ మద్దతుదారులు ఓడిపోయాడు. అయితే తాము గెలిచినప్పటికీ ఇబ్బందులు పెడతాడనే కక్షతో గ్రామంలోని ఓడిన అభ్యర్థి బిట్ల బాలరాజు ఇంటిపై దాడికి దిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ట్రాక్టర్ తో ఆయన ఇంటిపైకి దాడికి వెళ్ళగా బాలరాజు తప్పించుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో గంజి భారతి, తోట శారద, బాలమణి, సత్యవ్వకు గాయాలయ్యాయి. వీరిలో గంజి భారతి, తోట శారద పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు. బాలమణి, సత్తవ్వలను ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. రాజకీయ కక్షలతోనే ఓడిపోయిన అభ్యర్థి ఇంటిపై దాడికి పాల్పడ్డారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

### దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి: మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ డిమాండ్

గెలిచిన మొదటి రోజు నుంచే ప్రత్యర్థులపై దాడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన కాంగ్రెస్ నాయకుల పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు జాజాల సురేందర్ డిమాండ్ చేశారు. ఈ ఘటనలో దాడి చేసిన వారిని శిక్షించకుండా రాచ మర్యాదలు చేస్తున్నారని పోలీసులపై బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కక్షపూరితంగానే ఇంటిపై ట్రాక్టర్ తో తొక్కించే యత్నం చేసిన వారిని వదిలేసి బాధితులపై పోలీసుల జులుం చేస్తారని ఆయన మండిపడ్డారు. బాధిత కుటుంబానికి అండగా బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎల్లారెడ్డి, నిజాంసాగర్ రహదారిపై నాలుగున్నర గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. దాడిలో గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, మిగతా ఇద్దరి పరిస్థితి కూడా అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

### కిలోమీటర్ల మేర స్తంభించిన ట్రాఫిక్..

నాలుగున్నర గంటల పాటు రాస్తారో చేయడం వల్ల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచి ప్రయాణికులు తీవ్ర



ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంపై డిఎస్పి శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి, ఎస్ఐ మహేష్ బాధితులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ బాధితులు రోడ్డుపై కూర్చున్నారు. దీంతో డిఎస్పి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ తో ఎస్పీతో మాట్లాడించారు. హత్యాయత్నం కేసు నమోదు చేసి ఘటనకు పాల్పడిన వారిని వెంటనే రిమాండ్ చేయాలని ఎస్పీని మాజీ ఎమ్మెల్యే కోరారు. వారిని రక్షించే ప్రయత్నం చేస్తే మళ్ళీ రాస్తారోకో చేపడతామని స్పష్టించేశారు. ఎస్పీతో మాట్లాడిన అనంతరం బాధితులు ఆందోళన విరమించారు.



# నిరుద్యోగ యువతలో నైపుణ్యాన్ని మెరుగుపర్చే విధంగా వారికి ప్రత్యేక శిక్షణనిస్తాం

**– రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**



నిజామాబాదు, డిసెంబర్ 15 ( మనం బ్యూరో ): నిరుద్యోగ యువతలో నైపుణ్యాన్ని మెరుగుపర్చే విధంగా వారికి ప్రత్యేక శిక్షణనిస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ఉన్న ఐటీ హబ్ ను ఆయన సందర్శించారు. పలు ఐటీ కంపెనీల ప్రతినిధులతో సోమవారం సుదర్శన్రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఐటీ హబ్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బీటెక్ పూర్తి చేసుకున్న వారికోసం ఐటీ హబ్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కోసం పెద్ద నగరాలకు వెళ్లి అనవసరంగా ఖర్చులు పెంచుకోవద్దని ఆయన యువతకు సూచించారు. చాలీచాలని జీతాలతో యువత ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్నారని.. ఇకనుంచి నైపుణ్యత కలిగిన యువతకు ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉచిత శిక్షణ ద్వారా ఐటీ ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐటీరంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వ్యవసాయ కార్పొరేషన్ సభ్యులు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ నాయకులు ధర్మపురి సంజయ్, ఇతర ఐటీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్, డిస్ట్రిక్ట్ సెక్యూరిటీ కౌన్సిల్ మెంబర్ రజనీకాంత్ మాట్లాడుతూ సుదర్శన్ రెడ్డి జిల్లాకు పెద్ద దిక్కు అని పేర్కొన్నారు. గతంలో ఆయన హయాంలోనే మెడికల్ కాలేజీ మంజూరైందన్నారు. ఆయన చొరవతో జిల్లాలో వైద్య రంగం అభివృద్ధి చెందిందన్నారు. అలాగే ఇంజినీరింగ్ కళాశాల మంజూరు కావడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. ఐటీ హబ్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సుదర్శన్ రెడ్డి కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. ఆయన చొరవతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని చెప్పారు.






# మండలంలో గెలుపొందిన సర్పంచులు

నాగిరెడ్డిపేట, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ): నాగిరెడ్డిపేట మండలంలో గెలుపొందిన సర్పంచుల వివరాలను అధికారులు వెల్లడించారు. మెజార్వాడి - మహేందర్, మెల్ల కుంట తండా - రమావత్ బాల్య నాయక్, లింగంపల్లి కలాన్ - అనిత, రాఘవపల్లి - నార్ల గంగమని, తాండూర్- భూమా యాదవ్ గౌడ్, వదలపర్తి- సత్తబోయిన పద్మ, మాటూరు - బెస్త భాగ్యశ్రీ, కన్నా రెడ్డి - సాయిలు, గోలి లింగాల - బుర్ర కాయల రోజా, గోపాల్పేట్ - రాఘవ పల్లి వంశీకృష్ణ గౌడ్, చినూర్ - మురళీధర్ గౌడ్ విజయం సాధించారు. సమీప ప్రత్యర్థులపై గెలవడం పట్ల వారి అనుచరులు సంబరాలు చేసుకున్నారు.

## మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్‌ను కలిసిన బంజారా సర్పంచ్, పాలకవర్గం

నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ): మండలంలోని బంజారా తండా గ్రామపంచాయతీకి నూతనంగా గెలుపొందిన సర్పంచ్ ధరావత్ సురేష్, ఉప సర్పంచ్ పోతుల భూమయ్య వార్డు మెంబర్లు, గ్రామ నాయకులు కలిసి నాయకులు లింబ్యా నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.









# సిఐటియు అఖిలభారత మహాసభలను విజయవంతం చేయండి

**– జిల్లా కన్వీనర్ ముదాం అరుణ్ పిలుపు**

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ): సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 18వ అఖిలభారత మహాసభలు విశాఖపట్నం కేంద్రంగా ఈ నెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు సిఐటియు నాయకులు ప్రకటించారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు సిఐటియు ఫ్లాగ్ డే సందర్భంగా జిల్లా కన్వీనర్ ముదాం అరుణ్ సిఐటియు జెండాను ఆవిష్కరించారు.

**కనీస వేతనాన్ని అమలు చేయాలి**

ఈ సందర్భంగా ముదాం అరుణ్ మాట్లాడుతూ., కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ అఖిలభారత మహాసభల్లో విస్తృతంగా చర్చించి, భవిష్యత్ పోరాటాల రూపకల్పన చేస్తామని తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజనర్సు, నర్సింలు, రాజు, మహబూబ్, శీను తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితుడికి 2 లక్షలు రికవరీ చేయించిన కోటపాటి నరసింహనాయుడు

ఆర్మూర్, డిసెంబర్ 15 (మనం న్యూస్): మెండోరా మండలం వెల్కటూర్ గ్రామ యువకుడు వెంకటేష్ ఉపాధి కోసం ఇతర దేశాలకు వెళ్లాలని ఆలోచనతో నందిపేట్ మండలంలోని ఒక సబ్ ఏజెంటును సంప్రదించగా , యువకుని ఆత్రుతను సొమ్ము చేసుకోవాలనే దుర్బుద్ధితో సదరు యువకుడ్ని విజిట్ వీసాతో రష్యాకు పంపించి మూడు లక్షల రూపాయలు వసూలు చేసినప్పటికీ అక్కడ సరైన ఉద్యోగం కానీ, అక్కడే ఉండి ఇతర పనులు చేసుకోవడానికి ధ్రువీకరణ పత్రాలు కానీ ఇప్పించకపోవడంతో అర్ధాంతరంగా 15 రోజులకే ఇంటికి తిరిగి వచ్చి, దిక్కు తోచని స్థితిలో ఆర్మూర్ లోని ' ప్రవాస భారతీయులు సంక్షేమ వేదిక' అధ్యక్షుడు కోటపాటి నరసింహం నాయుడును సంప్రదించి తనకు జరిగిన అన్యాయాన్ని తెలిపి సహాయం చేయాల్సిందిగా వేడుకున్నారు.



పూర్తి వివరాలు తెలుసుకున్న కోటపాటి నకిలీ ఏజెంటును పిలిపించి గల్ఫ్ బాధితుడు వెంకటేష్ కు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించడంతో తప్పని పరిస్థితిలో తప్పు ఒప్పుకొని వెంకటేష్ ను రష్యా పంపించడానికి అయిన ఖర్చులు ఒక లక్ష రూపాయలు మినహాయించుకొని 2 లక్షలు తిరిగి చెల్లించడానికి ఒప్పుకొని ఈరోజు చెల్లించడం జరిగింది ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈమధ్య రష్యాలో నెలకు 70 వేల రూపాయలు జీతం అని చెప్పి మూడు లక్షలు వసూలు చేస్తున్న నకిలీ ఏజెంట్ల బారిన పడి తనలాగే ఎవరూ మోసపోవద్దని కోరారు. మోసపోయిన తనకు అండగా నిలబడి రెండు లక్షల రూపాయలు ఇప్పించిన కోటపాటికి నరసింహనాయుడు సదా రుణపడి ఉంటానని ధన్యవాదాలు తెలిపారు, ఎవరు కూడా విదేశాలకు వెళ్లే అన్ని సరైన గా చూసుకొని వెళ్లాలని ఏజెంట్ల చేత మోసపోయి బాధపడొద్దు అని వారు తెలిపారు.

# ఆర్మూర్ నూతన మున్సిపల్ కమిషనర్‌గా శ్రావణి

ఆర్మూర్, డిసెంబర్ 15 (మనం న్యూస్): ఆర్మూర్ నూతన మున్సిపల్ కమిషనర్ గా శ్రావణి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, రెవెన్యూ ఆఫీసర్ ఉమాదేవి, సానిటరీ సూపర్వైజర్ నరేందర్, సీనియర్ అసిస్టెంట్ శేఖర్ లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్ శ్రావణి, మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే మదన్ మోహన్ కలిసిన పోచారం గ్రామ నూతన సర్పంచ్, పాలకవర్గం

నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 15 ( మనం న్యూస్): కాంగ్రెస్ సర్పంచిగా సంజీవరావు గెలిచినందుకు మదన్మోహన్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు. నాగిరెడ్డిపేట్ మండలం పోచారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లుగా గెలిచిన సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ కు శాలువా కప్పి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే మదన్మోహన్ సర్పంచ్ సంజీవరావుకి, ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తేవాలని సూచించారు. తన వంతు సహకారం పోచారం గ్రామానికి ఉంటుందని తెలిపారు.

## ఐలాపూర్ గ్రామంలో వినయ్ కుమార్ రెడ్డి జోరుగా ప్రచారం



ఆర్మూర్, డిసెంబర్ 15 (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గంలోని నందిపేట్ మండలం ఐలపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సిద్ధాపురం మీసాల లక్ష్మీ నారాయణని కత్తెర గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సమావేశంలో వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ., ఐలాపూర్ గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులను మరియు రోడ్లు డ్రైనేజీలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని చెబుతూ ఐలాపూర్ లో వసతి గృహానికి సుమారు రెండున్నర కోట్లతో నిధులు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ఐలాపూర్ గ్రామానికి అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవగానే పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.





# కాంగ్రెస్ నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ డిమాండ్.
- దాడిచేసిన వారిని శిక్షించకుండా రాచ మర్యాదలు చేస్తున్నారని మండిపాటు.
- దాడిలో గాయపడిన బాధితులను పరామర్శ.
- కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా గుండాయిదాన్ని ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం.
- నిందితులను రక్షించే ప్రయత్నం చేస్తే మళ్లీ రాస్తారోకో చేపడతామని స్పష్టం.



ఎల్లారెడ్డి, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ): గెలిచిన రోజు నుంచే ప్రత్యర్థులపై దాడి చేస్తూ భయభ్రాంతులకు గురిచేసిన కాంగ్రెస్ నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ డిమాండ్ చేశారు. సోమార్పేట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన బాలరాజు ఇంటిపై సోమవారం ఉదయం కొందరు ట్రాక్టర్తో దాడిచేసి హత్య చేసేందుకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో దాడిచేసిన వారిని శిక్షించకుండా రాచ మర్యాదలు చేస్తున్నారని పోలీసులపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కక్షపూరితంగానే ఇంటిపై ట్రాక్టర్తో తొక్కించే ప్రయత్నం చేసిన వారిని వదిలేసి బాధితులపై పోలీసులు జులూం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎల్లారెడ్డి నిజాంసాగర్ రహదారిపై నాలుగున్నర గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. దాడిలో గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, మిగతా ఇద్దరి పరిస్థితి కూడా అలాగే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్ హైదరాబాద్ నుంచి హుటాహుటిన తరలివచ్చి బాధితులను పరామర్శించారు. అనంతరం రాస్తారోకోలో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా గుండాయిదాన్ని ప్రదర్శిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ తాము ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేశారు. సోమార్పేట్ సర్పంచ్గా గెలుపొందిన అభ్యర్థిని సైతం పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నాలుగున్నర గంటల పాటు రాస్తారోకో చేయడం వల్ల రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ రాజారెడ్డి, ఎస్ఐ మహేష్ బాధితులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వారు భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో డీఎస్పీ మాజీ ఎమ్మెల్యే సురేందర్తో ఎస్పీతో మాట్లాడించారు. హత్యాయత్నం కేసు నమోదు చేసి ఘటనకు పాల్పడిన వారిని వెంటనే రిమాండ్ చేయాలని ఎస్పీని మాజీ ఎమ్మెల్యే కోరారు. వారిని రక్షించే ప్రయత్నం చేస్తే మళ్లీ రాస్తారోకో చేపడతామని స్పష్టం చేశారు. ఎస్పీతో మాట్లాడిన అనంతరం బాధితులు ఆందోళన విరమించారు.






## నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్లకు ఘన సన్మానం

రెంజల్, డిసెంబర్ 15 (మనం న్యూస్): ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులను ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి పి. సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గ్రామ పాలన ప్రజల జీవితాలతో నేరుగా సంబంధం కలిగి ఉంటుందని, సర్పంచ్లు తమ పదవిని గౌరవంగా భావించి బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో పారదర్శక పాలన అమలు చేయడమే నిజమైన ప్రజాసేవకు నిదర్శనమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అధికారులతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడు పరిష్కార మార్గాలు వెతకాలని సర్పంచ్లకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు మాట్లాడుతూ, తమపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని, ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తామని తెలిపారు...



## పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది

- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

నిజామాబాదు, డిసెంబర్ 15 ( మనం బ్యూరో ): రాష్ట్ర అభివృద్ధికి సేవలందించిన పెన్షనర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో క్రీడాపోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., పెన్షనర్లకు కొన్నేళ్లుగా సమస్యలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆరోగ్యం, ఐక్యత, సామాజిక స్ఫూర్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం ప్రతినిధులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తిరగబడితే పరిస్థితి వేరేలా ఉంటుంది

- చట్టం తన పని తాను చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.
- గాడి తప్పిన కాంగ్రెస్ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులదే.
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి.
- కాంగ్రెస్ పార్టీ నాయకుల గూండాగిరి రోజురోజుకూ శృతి మించుతోంది.
- కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు తెగబడటం పిరికిపంద చర్య.
- దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలి.
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం.
- దాటి ఘటనపై మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్కు ఫోన్ లో ఆరా.
- పార్టీ అండగా ఉంటుందని బాధితులకు భరోసా.
- దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కామారెడ్డి ఎస్పీకి ఫోన్.




ఎల్లారెడ్డి, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ): రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగితే బీఆర్ఎస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని, ప్రజలు, కార్యకర్తలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉందని కేటీఆర్ హెచ్చరించారు. అదే జరిగితే రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చట్టం తన పని తాను చేయకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేశారు. గాడి తప్పిన కాంగ్రెస్ నేతలను కట్టడి చేయాల్సిన బాధ్యత పోలీసులదే అని ఆయన తేల్చిచెప్పారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సోమార్పేట్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలో బీఆర్ఎస్ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బిట్ల బాలరాజు, ఫలితాల తర్వాత తన కుటుంబ సభ్యులు, అనుచరులతో కలిసి ఇంటి ముందు కూర్చుని ఉన్నారు. ఈ క్రమంలో ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక మండల అధ్యక్షుడు సాయిబాబా ట్రాక్టర్తో అక్కడకు వచ్చి బీభత్సం సృష్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని తనని ఎవరూ ఏం చేయలేరు అంటూ నిల్చున్న వారిపైకి ట్రాక్టర్ ఎక్కించి ఢీకొట్టారు. ఈ దాడిలో బీఆర్ఎస్ అభ్యర్థి బాలరాజుతో పాటు ఆయన అనుచరులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని, ఆ పార్టీ నాయకుల గూండాగిరి రోజురోజుకూ శృతి మించుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన అమానుష ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ నేతలు భౌతిక దాడులకు తెగబడటం పిరికిపంద చర్య అని మండిపడ్డారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, అరెస్టు చేయాలని, బీఆర్ఎస్ తిరగబడితే శాంతిభద్రతలు అదుపులో ఉండవని ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరించారు.

**ఘటనపై మాజీ ఎమ్మెల్యేతో ఆరా...**

పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థి ఇంటిపై దాడి జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరా తీశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ రాజేష్ చంద్రకు స్వయంగా ఫోన్ చేశారు. ఓడిపోయిన అభ్యర్థి ఇంటిపై గెలిచిన సర్పంచ్ అభ్యర్థి అమానుషంగా దాడి చేసిన ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితులకు రక్షణగా నిలవాలని.. బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జాజాల సురేందర్తో కేటీఆర్ ఫోన్లో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన పూర్తివివరాలు తెలుసుకుని బాధితులకు అండగా ఉండాలని సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

**బాధితులపై కఠిన చర్యలకు డిమాండ్...**

అనంతరం కామారెడ్డి జిల్లా ఎస్పీకి కేటీఆర్ స్వయంగా ఫోన్ చేశారు. సోమార్పేట్ ఘటనను వివరించి, బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారం ఉంది కదా అని కాంగ్రెస్ నేతలు హత్యాయత్నాలకు పాల్పడుతుంటే పోలీసులు చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.

# 41వ వార్డ్లో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**- వార్డ్ కౌన్సిలర్ కాళ్ల గణేష్.**

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణం 41వ వార్డ్లో గూడు లేని నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్ల ప్రొసీడింగ్ పేపర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ల గణేష్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ రాజు పాల్గొని లబ్ధిదారులకు అధికారిక పత్రాలను అందించారు.

**పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం.**

ఇళ్ల మంజూరుతో 41వ వార్డ్లోని లబ్ధిదారులు



హర్షం వ్యక్తం చేశారు. తమకు స్వంత గూడు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, 41వ వార్డ్ కౌన్సిలర్ కాళ్ల గణేష్ లకు, లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా అమలవుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మరిన్ని కుటుంబాలకు లబ్ధి చేకూరాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.



## సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్పంచ్‌కు సన్మానం

రుద్రూర్, డిసెంబర్ 15 (మనం న్యూస్): రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంగామణి- గంగారాంలతో పాటు వార్డు సభ్యులను సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సహాయ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ., ప్రజలకు సేవ చేయడానికె బాధ్యతలు అప్పగించారని మరచిపోవద్దన్నారు. గ్రామాభివృద్ధిలో తమ సంస్థ సహాయ సహకారాలు అందజేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యనిర్వహణాధికారి సాంబశివరావు, కోర్భ సాయిలు, అనిల్ పటేల్, సయ్యద్ బషీర్, గంగారం, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచిగా ఎన్నికైన గంగా మణికి సన్మానం



ఇందల్వాయి, డిసెంబర్ 15 (మనం న్యూస్): ఇందల్వాయి మండల కేంద్రం లోని ఇందల్వాయి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన లోకాని గంగామణి నీ సోమవారం ఘనంగా సన్మానించారు. ఇందల్వాయి మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ కాలానికి చెందిన వాసులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంగామణి గంగారంతో పాటు ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు కన్నయ్య గౌడ్ లను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గంగమని గంగారం మాట్లాడుతూ., ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే తమ ధ్యేయమని అభివర్ణించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినిగం చేసుకోవాలని సూచించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఆర్డర్ కాపీలను ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని ఆమె వెల్లడించారు. ఆమె వెంట మాజీ ఉపసర్పంచ్ లింగంపల్లి రాజేందర్, ప్రస్తుత ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు కన్నయ్య గౌడ్, గొల్ల రాంబాబు, జగ్గా దాసు, ముని పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు, మద్యం రహిత రాజకీయాలే బీజేపీ లక్ష్యం

**– ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.**




కామారెడ్డి టౌన్, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. స్థానిక రాజారెడ్డి గార్డెన్స్లో నిర్వహించిన బీజేపీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

**ఓటమికి గల కారణాలపై విశ్లేషణ...**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా ఎన్నికల్లో ఓటమికి గల కారణాలు, గ్రామాల పరిస్థితులు, ప్రజల స్పందన తదితర అంశాలను పోటీ చేసిన అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో ఎదురైన సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా భవిష్యత్ కార్యాచరణను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్చ జరిపినట్లు తెలిపారు.

**ప్రజా తీర్పును గౌరవించాలి...**

అనంతరం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ., కామారెడ్డి నియోజకవర్గంలో డబ్బు, మద్యం లేని రాజకీయాలకు బీజేపీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన నిజాయితీ గల అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించారని, అలాంటి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఓటమి చెందిన వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, ప్రజా తీర్పును గౌరవిస్తూ ముందుకు సాగాలని సూచించారు.

**అవినీతి రహిత పాలన దిశగా అడుగులు...**

డబ్బు, మద్యం ప్రభావం లేకుండా ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రజలకు ఐదేళ్ల పాటు నిస్వార్థ సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు. అందుకే బీజేపీ తరఫున గ్రామస్థాయిలో అవినీతి రహిత పాలనకు బీజం వేయాలనే లక్ష్యంతో అభ్యర్థులను బలపరిచామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ బీజేపీ ప్రజల మధ్యకు వెళ్లి పోటీ చేస్తుందని వెల్లడించారు. అవినీతి రహిత కామారెడ్డి నిర్మాణంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా, ప్రజా సంకల్పంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. కార్యక్రమం చివరగా వివిధ గ్రామాల్లో విజయం సాధించిన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## నాడు భర్త ఉపసర్పంచ్, నేడు భార్య సర్పంచ్

బీబీపేట్, డిసెంబర్15 (మనం న్యూస్): బీబీపేటలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో వినూత్న సంఘటన చోటుచేసుకుంది. గత ఎన్నికల్లో ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించిన ఉప్పల సాయినాథ్ భార్య ఉప్పల సాద్వీక ప్రస్తుతం బీబీపేట సర్పంచ్ గా గెలుపొందారు. నాడు తన భర్త సాయినాథ్ చేసిన అభివృద్ధి పనుల వల్లనే తాను ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొంది సర్పంచిగా బాధ్యతలు చేపట్టబోతున్నట్టు ఆమె తెలిపారు. ప్రజలకు మంచి చేసినప్పుడు వారు తమ గుండెల్లో పెట్టుకొని మళ్ళీ వారే గెలిపించుకుంటారని రుజువైందని ఆమె అన్నారు. బీబీపేట ప్రజలు తమ కుటుంబంపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఇలాంటి లాభపేక్ష లేకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు ఘనంగా సన్మానం

కామారెడ్డి టౌన్, డిసెంబర్ 15 ( మనం న్యూస్ ) : బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు సభ్యునిగా విజయం సాధించిన వేణును సోమవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పార్టీ ఆఫీసులో ఘనంగా సన్మానం చేశారు. వేణును అభినందిస్తూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, యువజన నాయకులు కనపర్తి అరవింద్ కుమార్, బళ్ల శ్రీనివాస్, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొని నూతన వార్డు సభ్యుడికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని నాయకులు సూచించారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలా-పేపర్ మిల్ గ్రామ సర్పంచ్

రెంజల్ డిసెంబర్:-15 (మనం న్యూస్): నీలా-పేపర్ మిల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ అభ్యర్థి జుబైర్ పటేల్ ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న మద్దతుకు ఈ చేరికలు నిదర్శనమని తెలిపారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్లో చేరిన అభ్యర్థి జుబైర్ పటేల్ మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాభివృద్ధికి అంకితంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు రెంజల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మొభిన్ ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు...